ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'ఎల్‌ఆర్‌ఎస్' పథకంపై అవగాహన

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ :కార్పొరేషన్ పరిధిలోని అనధికార, అక్రమ లే అవుట్లలోని ప్లాట్ల యజమానులు యాజమాన్యపు హక్కులను పొందేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అందుబాటులోకి తెచ్చిన ఎల్.ఆర్.ఎస్. మార్గదర్శకాలపై లే అవుట్ల యజమానులకు అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, తీసుకున్నప్పుడు హిమవిందు, టిపి.ఆర్.ఓ వాసుబాబు, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి హోదా మసకబారుతోందా..?

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో మంత్రి కీలకపాత్ర పోషిస్తున్నారు...త్యం కేబినెట్ సమావేశాలు నిర్వహిస్తూ, అందులో మంత్రుల సలహాలు, సూచనలను తీసుకుంటున్నారు..ఒకప్పుడు మంత్రికి ఎనలేని గౌరవం, మర్యాదలుండేవి. జిల్లా అంతటా తన ప్రాభల్యంతోపాటు, అంతా తిరుగుతూ సొంత పార్టీని, ప్రభుత్వానికి కేంద్ర బిందువుగా మెలిగేవారు..ఇటీవల కాలంలో ఈ పరిస్థితి కనిపించడం లేదు. రోజు రోజుకు మంత్రి హోదా దిగజారిపోతుందనే విమర్శలు వస్తున్నాయి..గత వైసిపి ప్రభుత్వం మంత్రులు తమ సొంత నియోజకవర్గానికి పరిమితమయ్యారు...

-సొంత నియోజకవార్గానికే పరిమితం

-రాష్టానికి మంత్రి అయినా.. జిల్లాకు ఎంఎల్‌ఎనే

-వైసిపి బాటలో కూటమి పాలన

ఆనం రామనారాయణరెడ్డి

పొంగూరు నారాయణ

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి :ప్రభుత్వ విధానాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. ఒకప్పుడు మంత్రులకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. ఏసి సుబ్బారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మంత్రులుగా ఉన్న సమయంలో కాంగ్రెస్, పాత టిడిపి, నాయకత్వంలో ఒక వెలుగు వెలిగారు. రాష్ట్రంలో మంత్రిగా ప్రత్యేక గుర్తింపుతోపాటు జిల్లా వ్యాపితంగా మంత్రికి ఎనలేని గౌరవం ఉండేది. నిత్యం జిల్లా పర్యటనలు చేస్తూ, అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రి కీలకంగా వ్యవహరించేవారు. ప్రజలు జిల్లా వ్యాపితంగా మంత్రి ఇంటిలో, ఆఫీసులో క్యూ కట్టే పరిస్థితులుండేవి. మంత్రి వస్తున్నారంటే ఇరవై, ముప్పయ్ కార్ల కాన్వాయ్ కలియతిరిగేది. మంత్రిని జిల్లా ప్రజలు తమ వ్యక్తిగా భావించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు దాదాపు కనిపించడం లేదు. ప్రస్తుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎన్‌టి రామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశారు. సీనియర్ మంత్రిగా ఆయనకు ఇప్పటికీ ప్రత్యేక గౌరవం ఉంది. ఆరోజుల్లో మంత్రి అంటే జిల్లాంతటా ప్రభావం ఉండేది. ఎక్కడ ఏ సమస్య వచ్చినా మంత్రులు జోక్యం చేసుకునేవారు. చకచక పనులు జరిగేవి. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలోనూ జిల్లాంతటా పర్యటించే అవకాశాలుండేవి. పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు, ప్రజలు ఎంతోకొంత మేలు చేసే పరిస్థితులుండేవి. రాను రాను మంత్రులు ప్రతిష్ట దిగజారిపోతోంది..

వైసిపిలో నియోజకవర్గానికే మంత్రి...!

2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక మంత్రులు ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోయిందనే చెప్పాలి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి వర్గంలో మేకపాటి గౌతమ్‌రెడ్డికి మంత్రి పదవి దక్కింది. ఆయన కేవలం తన అత్మకూరు నియోజకవర్గానికి తప్ప ఏ రోజు పక్క నియోజకవర్గంలో కాలు పెట్టలేదు. రాష్ట్రంలో తిరగడం, జిల్లాకు వచ్చిన తరువాత ఆత్మకూరుకు వెళ్లడంతోనే కాలం గడిచిపోయింది. నెల్లూరు నగరం నుంచి పి. అనిల్‌కుమార్‌యాదవ్‌కు అవకాశం ఇచ్చారు. ఆయన నెల్లూరు నగరం దాటి బయట తిరగలేదు. కేవలం నెల్లూరుకు మంత్రిగానే పనిచేశారు. ఎక్కడ కాలు పెట్టనివ్వలేదు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎవరి నియోజకవర్గానికి వారే సర్వం అనే సంకేతలు పంపారు. సర్వేపల్లి ఎంఎల్‌ఎ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు తీసుకున్నా అదే పరిస్థితులు కొనసాగాయి. నియోజకవర్గాన్ని ఎంఎల్‌ఎలే అంతా చూసుకున్నారు. జిల్లా స్థాయిలో సమన్వయం లేదు. మంత్రులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం కల్పించలేదు. తమ నియోజకవర్గానికి మాత్రమే మంత్రులుగా పనిచేశారు. జిల్లా అభివృద్ధికి ఇది తీవ్ర ఆటంకంగా మారింది. ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. మంత్రులు తమ నియోజ కవర్గంలో తప్ప ఎక్కడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. గౌతమ్‌రెడ్డి ఆత్మకూరులోనూ, అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరులోనూ, కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లిలోనూ కొంత నిధులు ఖర్చు పెట్టుకున్నారు తప్ప జిల్లాకు వచ్చిన ప్రయోజనం శూన్యం..

వైసిపి బాటలోనే కూటమి పాలన...!

జిల్లా మంత్రులకు ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోతోంది. గత వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుంది. ప్రస్తుతం దేవాదాయశాఖ మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ మంత్రులుగా కొనసాగుతున్నారు. అప్పటి వైసిపి ప్రభుత్వంలో ఏం జరిగిందో ఇప్పుడు అదే పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇద్దరు మంత్రుల తమ నియోజకవర్గం వదలి వెళ్లడం లేదు. నెల్లూరులో జరిగే డిఆర్‌సి, జెడ్‌పి సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారు. నియోజకవర్గానికి ఎంఎల్‌ఎలే సుప్రీం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు తెలిసింది. పక్క నియోజకవర్గంలో ఎలాంటి జోక్యమూ చేసుకోవద్దని చెప్పడంతో మంత్రులు తన నియోజకవర్గానికి మాత్రమే పరిమితమయ్యారు. ఆత్మకూరులో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నిత్యం పర్యటిస్తూ, ప్రత్యేక నిధులతో పనులు చేయించుకుంటున్నారు. మంత్రి కారుకు ముందు పోలీసు వాహ నంతో సంబరపడడం తప్ప, రాష్ట్రానికి మంత్రిగా, జిల్లాలోనూ అదే స్థాయిలో పర్యటనలు సాగించే అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఇది కేవలం మంత్రుల హోదాకు సంబంధించి విషయం కాదు. ఎంఎల్‌ఎల మధ్య సమన్వయం, అభి వృద్ధి విష యంలోనూ మంత్రులు నియోజకవర్గానికి పరిమితం కావడం అభివృద్ధికి ఆటంకంగా భావిస్తున్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇన్ చార్జ్ డిఆర్‌వో విజయ్‌కుమార్, జడ్పీ సిఇవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. ఎస్‌పి కార్యాలయంలోనూ వినతులు స్వీకరించారు.

ఎస్‌పి కార్యాలయంలో..

నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను పోలీసు అధికారులు స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పాత పద్ధతిలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు అందజేయాలి

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టంలో మార్పులు తీసుకోచ్చి సెన్సార్ పద్ధతిని వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికేట్ పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా జిల్లాలో ఈ విధానం అమలు చేస్తుందని, ప్రభుత్వం తక్షణమే ఈ నూతన విధానాన్ని అమలు చేయకుండా పాత పద్ధతిలోనే వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏఐఆర్‌టి డబ్ల్యూఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రవాణ రంగానికి చెందిన ఆటో, మినీ లారీ, టాక్సీ, అంబులెన్స్, ట్రడ్ అండ్ గూడ్స్ రవాణా రంగానికి చెందిన యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జిల్లా కమిటీ నాయకులు కె.సురేష్,ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వి రాజా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెన్సార్ పద్ధతి ద్వారా వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానం అమలు చేయడం వల్ల వాహన యజమానులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉదయగిరి, సీతారాంపురం, కందుకూరు, రాపూరు వంటి మండలాలు 100 కిలోమీటర్ల పరిధిలో నుండి వాహనాలు ముత్తుకూరు మండలం కప్పలదోరువు దగ్గర నిర్మించిన సెన్సార్ ట్రాక్ వద్దకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఇది చాలా ఆర్థిక వ్యయ ప్రయాసలతో కూడినటువంటిదన్నారు. టాక్సీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, అంబులెన్స్ యూనియన్ కార్యదర్శి శివకుమార్, విజయ్, జిలాని, రవాణా రంగం రూరల్ సభ్యులు ఎం సుధాకర్, ఆటో యూనియన్ సిటీ అధ్యక్షుడు ఆర్. రవీంద్ర, వై. రమేష్ పాల్గొన్నారు.

రైతులకు అధికారుల బురిడీ నోటీసులు

కరేడు భూసేకరణ బాగోతం

ప్రజాశక్తి-కందుకూరు : పాత తేదీలతో నోటీసులు జారీ చేస్తూ కరేడు రైతులను దగా చేసేందుకు భూసేకరణ అధికారులు ప్రయత్నిస్తున్నారు. కరేడు గ్రామ పంచాయతీలోని వాక ఆవాస రైతులకు గత శనివారం పోస్టల్ శాఖ ద్వారా నోటీసులు అందాయి. రాష్ట్ర మారి టైం బోర్డుకు చెందిన భూసేకరణ ప్రత్యేక కార్యాలయం (కావలి) కి చెందిన కార్యాలయం నుంచి కొందరు రైతులకు ఈ నోటీసుల అందాయి.అదికారులు జారీ చేసిన నోటీసులపై తేదీ జూలై 14 అని ఉంది. భూసేకరణకు మీరు తెలిపిన అభ్యంతరాలపై భూమి పత్రాలు రుజువులతో సహా జూలై 30న ఉలవపాడు మండల రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి వివరాలు సమర్పించాలని ఆ నోటీసుల్లో ప్రత్యేక ఉపకలెక్టర్ పేర్కొన్నారు. జులైలో పంపిన నోటీసులు ఆగస్టు 30న రైతులకు అందాయంటే అధికారుల ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదు. అంతేకాక తమకు అందిన నోటీసులు తీసుకొని ఉలవపాడు మండల కార్యాలయానికి కరేడుకు చెందిన రైతులు కొందరు వెళ్లారు. వెళ్లిన రైతులను అధికారులు పరోక్షంగా బెదిరించారు. భూసే కరణకు మీరు ఎందుకు అంగీకరించటం లేదని భూములు ఎందుకు ఇవ్వడం లేదంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడారు. ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు కోసం మారిటైం బోర్డు ఉలవపాడు మండలం, కరేడులో 4,500 ఎకరాల భూసేకరణకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే.


Podamakala Chenchaiah, S/o. Pedda Punnaiah
Ulavapadu mandal , Karedu Village , Karedu Pin code : 523292
8499953615

రైతులకు పంపించిన నోటీసులు ఇవే

స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్లు ఏర్పాటు

నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు మైపాడు గేట్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్లను ఏర్పాటును మంత్రి నారాయణ కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు.. యుద్ధ ప్రాతిపదికన పదిరోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అనంతరం బోడిగాడితోటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను మంత్రి పరిశీలించారు. మూడు నెలల్లో పార్కు పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అక్టోబర్ రెండో తేదీకల్లా చెత్తను తొలగించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని మంత్రి నారాయణ తెలిపారు.

జి.మేకపాడు గ్రామాన్ని 'కనిగిరి'లో కలపాలి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో సోమవారం జి మేకపాడు గ్రామస్తులు ఎంఎల్‌ఎ నాగేశ్వరావుని మర్యాదపూర్వకం గా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామం కందుకూరు నియోజకవర్గంలో ఉందని,తమ గ్రామానికి కందుకూరు నియోజకవర్గానికి సుమారు 45 కిలోమీటర్ల దూరం ఉన్నందుల్ల తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎంఎల్‌ఎకు వివరించారు. గ్రామానికి అతి తక్కువ దూరంలో ఉన్న కనిగిరి నియోజకవర్గంలో తమ గ్రామాన్ని కలపాలని ఎంఎల్‌ను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య ,గ్రామస్తులు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కిరెడ్డి మల్లికార్జున, ఉప్పతి శ్రీనివాసులరెడ్డి, దాదాని వెంకటేశ్వర్లు నేలపాటి దావీదు మల్లికార్జున ఉన్నారు.

ఎఎంసి చైర్మన్ పదవి సుధారాణికి ఇవ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును కోవూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు గ్రామస్తులు సోమవారం కలిసారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కేటాయించారు. దీంతో ధన్యవాదాలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తున్న కోవూరు గ్రామానికి చెందిన పల్నాటి సుధారాణి భర్త హనుమంతరావు కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అవకాశం కల్పించాలని ఎంఎల్‌ఎకు అర్జీ అందజేశారు. కోవూరు గ్రామ టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కందుకూరు : స్థానిక పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమీషనరు కార్యక్రమాము ద్వారా 6 అర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమిషనరు కె.అనుష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలకసంఘము కార్యాలయము కమీషనర్ చాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవలసినదిగా మునిసిపల్ కమీషనరు కె.అనూష పట్టణ ప్రజలకు తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిజమైన సంజీవనిగా ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.సోమవారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 73 మంది లబ్ధిదారులకు 43.07 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్‌ఎ ఇంటూరి .నాగేశ్వరరావుని కందుకూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ కార్యాలయంలో సోమవారం పరకొండపాడుఅగ్రహారం కొండారెడ్డి పాలెం ఎస్సీ కాలనీ వాసులు కలిసి తమ గ్రామంలోని రోడ్లు ,కాలువలు లేక చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్య ఎంయల్‌ఎ దృష్టికి తీసుకుపోగా తాను వెంటనే ఏఈతో మాట్లాడి గ్రామంలోని సమస్యలు త్వరగా పరిష్కరించాలని అక్కడ జరగబోయే అభివద్ధి పనులు తానే స్వయంగా వచ్చి పర్యవేక్షిస్తానని, అక్కడ అధికారుల తోటి ఆ గ్రామ ప్రజలతోటి చెప్పగా ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

పాఠశాలకు భూమిని కేటాయించండి

ప్రజాశక్తి-కందుకూరు కందుకూరు పట్టణంలోని పడమర బలిజ పాలెం -యాదవ్ పాలెం సరిహద్దుల్లో పాత రీడింగ్ రూమ్ భూమిని మండల ప్రాథమిక పాఠశాలకు కేటాయించాలని కోరుతూ సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీకి యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు వినతిపత్రం ఇచ్చి కోరారు. 17 ఏళ్ల తర్వాత ఈ భూమిపై రెండు సామాజిక వర్గాల మధ్య తిరిగి ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ భూమి విషయమై 17 ఏళ్ల క్రితం జరిగిన వివాదంలో చంద్రమౌళి అనే వ్యక్తి మరణించిన విషయాన్ని సబ్ కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ స్థలంలో ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు నిర్మాణాలు చేస్తున్నారని వాటిని వెంటనే ఆపకపోతే మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటాయని సబ్ కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు..విషయాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హిమ వంశీ వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళిన వారికి చెప్పారు.

అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు

మాజీ మంత్రి 'కాకాణి' ఆవేదన

ప్రజాశక్తి-నెల్లూరు

అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన వైసిపి నాయకులపై, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని, వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం టిడిపి శాసనసభ్యులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న గ్రీవెన్స్ లో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ,రూరల్ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , కావలి నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కావలి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ కి అర్జీ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక శాసనసభ్యునిగా 10 ఏళ్లు కావలి ప్రజలకు సేవలందించిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమ కేసు బనాయించడం దారుణమన్నారు. జలదంకి మండలం, అన్నవరం గ్రామంలో కావలి శాసనసభ్యుడు నిర్వహించే క్వారీలో పరిమితికి మించి అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయని డ్రోన్ ద్వారా పరిశీలించడానికి వెళ్లితే అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేయమన్నారు.కావలిలో ఇంత జరుగుతున్నా ఎస్‌పి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఏం జరిగినా, తాము అందరూ అండగా నిలుస్తామన్నారు. తన స్థాయిని మరిచి మాట్లాడుతున్న కావలి ఎంఎల్‌ఎను ప్రజలు అసహ్యం చుకుంటున్నారన్నారు.ఇంకా మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, .రూరల్ ఇంచార్జీ ఆనం విజయ కుమార్ రెడ్డి మాట్లాడారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

పలుచోట్ల పింఛన్లు పంపిణీ

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నాలుగో డివిజన్ లోని దీన దయాల్ నగర్ లో పలువురు పింఛన్ లబ్ధిదారులకు మంత్రి నారాయణ సామాజిక పింఛన్లను అందజేశారు. కమిషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,డివిజన్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ఉలవపాడు : మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం జరిగింది. భీమవరం నీటి నియోగదారుల సంఘం అధ్యక్షులు జాజుల.రవి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

కందుకూరు : అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తుందని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ స్వయంగా ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్లు తొలగించడం లేదని ఎమ్మెల్యే తెలిపారు.. మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, పార్టీ నాయకులు ఉన్నం భాస్కర్, షేక్ రూబీ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్నా, ఖాదర్ బాషా, ఖలీల్, ఆఫీస్ మసూద్ ఖాదర్ వలీ నాయబ్ రసూల్, జహీర్, నసీర్, సలాం, ఫిరోజ్, జియావుద్దీన్, మూస , కరిముల్లా, ఫసల్, ఖుద్దూస్, నజీర్, భాష, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, పువ్వాడ మౌనిక, మురారిశెట్టి వెంకట సుదీర్, కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శ్రీను, చక్క కేశవ, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, షేక్ షరీఫ్, ముప్పవరపు వేణు ఉన్నారు.



దూరదృష్టిగల నేత చంద్రబాబు : ఇంటూరి

ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదష్టి గల నాయకుడిగా నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక గుర్తింపు పొందారని. గత మూడు దశాబ్దాల కాలంలో నాలుగుసార్లు ముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, అభివద్ధి, సంక్షేమాల సమన్వయంతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి నేటికీ 30ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా విజనరీ నేత తెలుగు నేల గర్వించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి లక్షలాది మహిళలకు ఆర్థిక బలం కల్పించారు. కట్టెల పొయ్యి సమస్యను తొలగించి, "దీపం పథకం" ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించి వంటింటి మహిళలకు ఊరట కలిగించారు.బీసీల కోసం ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనలు అమలు, మైనార్టీల కోసం ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టి ప్రతి వర్గానికి అండగా నిలిచారు.ప్రతి ఇంటికి విద్యుత్ చేరేలా విప్లవాత్మక మార్పులు చేశారని కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగస ముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలోమాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

దళితుల భూములను పరిరక్షించండి : సిపిఎం

సైదాపురం : సైదాపురం గ్రామం మొలకలపూండ్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 500 2బి1,2బి2,2బి3, లో ముగ్గురు రైతులకు రెండు ఎకరాలు చొప్పున ముగ్గురు రైతులకు సైదాపురం మండల తహశీల్దార్ గతంలోపట్టా పాస్ పుస్తకం వన్ బి అడంగల్ మంజూరు చేశారు. ఆభూమిలో నిమ్మ సాగు చేసుకుంటున్న రైతులను గత మూడు రోజుల నుంచి ఎవరూ ప్రవేశించొద్దంటూ స్థానిక విఆర్ఓ ద్వారా తహశీల్దార్ రైతులకు తెలిపారు. ఈ నేపథ్యంలో బాధిత రైతులతో కలిసి సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ సుభద్రను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు అల్లాడి గోపాల్, మాట్లాడుతూ రైతులు సదరు భూమిలో గత 16 ఏళ్ల నుంచి వర్షాధార పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నా రన్నారు. గత వారం నుంచి భూములకు చుట్టూ పెన్సింగ్ వేసుకుని నిమ్మ చెట్లు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో తహశీల్దార్ ఇచ్చిన పట్టాలను ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ అవి చెల్లుబాటు కావని అని రైతులకు తెలియ ుజేయడం నిమ్మ సాగు చేయవద్దు అని తెలపడం ఏమి టంటూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. దళితులు సాగు చేసుకుంటున్న భూముల జోలికొస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంచేటి శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ సైదాపురం మండల నాయకులు నక్కినబోయిన గంగాధర్ ఉన్నారు.

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

రామచంద్రయాదవ్‌ను కలిసిన కరేడు రైతులు

ప్రజాశక్తి -ఉలవపాడు : కరేడు భూ పోరాటంలో భాగంగా కరేడు రైతులు, రామకృష్ణాపురం గిరిజనులు సోమవారం భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను కలిసి ఉద్యమానికి ఊపిరి పోయాలని కోరారు. రామచంద్ర యాదవ్ విజయవాడ నుంచి పుంగనూరు వెళుతుండగా హైవేపై కలవాలని కరేడు రైతులు రామకృష్ణాపురం వీధుల్లో ప్రయత్నం చేయగా అడుగడుగున పోలీసు వారు అడ్డంకులు సృష్టించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన బిట్రగుంట జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకు వద్ద రామచంద్ర యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా కరేడు ఉద్యమ రైతులు, గిరిజనుల కోరిక మేరకు రెండు మూడు రోజులలో మీ గ్రామానికి వస్తాను మీ భూములు పోకుండా ఎంతటి పోరాటానికైనా, త్యాగానికైనా తాను సిద్ధంగా ఉన్నానని రామచంద్ర యాదవ్ చెప్పారు. కరేడు గ్రామ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోలీసు వారు అడుగడుగున ఆంక్షలు విధిస్తూ మా భూములను విండో సోలార్ ప్రాజెక్ట్ వారికి ఇచ్చే విధంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని రైతు ఉద్యమ నాయకుడు. 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో పోలీసు ఆంక్షలు ఉన్నాయని ప్రకాశం జిల్లాలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఫ్యాక్టరీ వద్ద రామచంద్ర యాదవ్‌ను కలుద్దామని ప్రయత్నం చేస్తే నెల్లూరు, ప్రకాశం జిల్లాల పోలీసులు అడ్డగించి రైతులను రామచంద్ర యాదవ్ దగ్గరికి పోకుండా చేయాలని ప్రయత్నం చేస్తే నిర్బంధాన్ని సైతం ఎదుర్కొనే కలవడం జరిగిందన్నారు. మా ఉద్యమం శాంతియుతంగా జరుగుతుంటే ప్రభుత్వం, పోలీసు వారు రైతులపై ఏకపక్షంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తు భారీ పరిశ్రమల వారికి వత్తాసు పలకడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం పోలీసు వారు రైతుల ఘోష ఆలోచించి చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. ఉద్యమం మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించేలా ప్రభుత్వం వ్యవహరించొద్దని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

'విఎస్‌యు'లో ఇంజినీరింగ్ కళాశాల నిర్మించాలి

నెల్లూరు : ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విక్రమ్ సింహపురి యూనివర్సిటీ క్యాంపస్ లోనే నిర్మించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు కె.సంజయ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పందన లో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నారాపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం యూనివర్సిటీ నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆత్మకూరులో ప్రభుత్వమే ఇంజనీరింగ్ కళాశాల నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.నాయకులు ధనుంజయ్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక స్నేహనగర్ ప్రాంతంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. సోమవారం యుపిహెచ్‌సిని సందర్శించిన ఆమె ల్యాబ్‌లోని పలు రిజిస్ట్రర్స్, స్లైయిడ్స్, మైక్రోస్కోప్ పరికరం సక్రమంగా పనిచేస్తున్నదా.. లేదా అని పరిశీలించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఐశ్వర్య రాజ్యలక్ష్మి, ఆరోగ్య సహాయకులు శ్రీనివాసులు రెడ్డి , ఏఎన్‌ఎం సుజాత , ఆశా కార్యకర్త వసిహా , పట్టణ మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడు మృతి

- ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమే కారణం

- మున్సిపల్ వర్కర్క్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

నెల్లూరు :స్థానిక 45వ డివిజన్ పారిశుధ్య కార్మికుడు బర్రె జోసప్ వయస్సు (60) ఏళ్లు నిండాయన్న కారణంతో పనిలో నిలిపివేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మంత్రి పొంగూరు నారాయణ నియోజకవర్గంలో తీవ్రమైన మానసిక క్షోభకు గురైన మృతి చెందారని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం మున్సిపల్ కార్మికుడు బర్రె జోసఫ్ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న యూనియన్ నగర అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మృతదేహానికి పూలమాలలు వేసి ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న జోసెఫ్ ను, 60 సంవత్సరాల నిండాయనే నెపంతో హఠాత్తుగా పనిలో నిలిపివేయడం, ఒక్క రూపాయి కూడా బెనిఫిట్ ఇవ్వకుండా, వారసులకు ఉద్యోగం కల్పించకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిం)దన్నారు. . ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా అందజేయాలని, వారసులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

జోసెఫ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

పెద్దపవని రైల్వే బ్రిడ్జిని పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సోమవారం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కావలి ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక సభ్యులు మాట్లాడుతూ కావలి పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని కోరుతున్నామన్నారు. సుమారు 100 గ్రామాల ప్రజల రాకపోకలకు, రవాణాకు అవసరం అయిన పెద్దపవని బ్రిడ్జి ఏళ్ల కాలం నుండి అసం పూర్తిగా ఉన్నాయన్నారు. రైల్వే శాఖ వారు వారి ప్రాంతం వరకు నిర్మాణం పూర్తయ్యి 15సంవత్సరాలు అవుతుందన్నారు. రైల్వే ట్రాక్కు అవతల, ఇవతల ఆక్రమణలు తొలగించి, వారికి నష్టపరిహారం కూడా పూర్తిగా అందించడం జరిగిందన్నారు. మరి ఎందుకు బ్రిడ్జి నిర్మాణం జరగడ లేదని, ప్రజల కష్టాలు ప్రభుత్వానికి కనపడటలేదా.. ఈ బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన తెలిపారు. భవిష్యత్తులో ట్రాఫిక్ కష్టాలు మరింతగా పెరుగుతాయన్నారు. కనుక తక్షణమే 100 గ్రామాలకు అవసరమైన పెద్దపవని బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, దామా అంకయ్య, ఎర్రంశెట్టి కృష్ణమోహన్, బోసు, దర్గా బాబు, ఆమంచి సుబ్బు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే రైతు సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

రైతు సంఘాలు నిర్మించే ఉద్యమాలతోనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయనిలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి మాలి వెంగయ్య పేర్కొన్నారు. మండలంలోని అనుమ సముద్రం గ్రామంలో సోమవారం మండల రైతుసంఘం మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 మంది సభ్యులతో నూతన రైతు సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇలియాజ్, అధ్యక్షులుగా జూటూరి వేణు, ఉపాధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, ట్రెజరర్‌గా శేషారెడ్డి, జాయింట్ సెక్రటరీగా కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌలు రైతుసంఘం నాయకులు లక్ష్మీపతి మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలంలో నూతన మండల రైతు మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 30మందిగా రావడం జరిగింది. మరింత మంది వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. రైతుసంఘం ఏర్పడడం వల్ల రైతు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయమైన కోరికలను తీర్చేందుకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు లక్కు ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కరేడు ఉద్యమంలో అక్రమంగా రైతులను అరెస్టు చేయడం జరిగిందని, ఆ ఉద్యమంలో రైతుల పక్షాన రైతుసంఘం నాయకులు జిల్లా నుండి పాల్గొనడం జరిగిందని ఉద్యమాల వల్లే రైతులకు వారి సమస్యలు పరిష్కరించబడుతుందని తెలిపారు. అదేవిధంగా రైతుసంఘం సీనియర్ నాయకులు చండ్ర గోపాల్ మాట్లాడుతూ ఎఎస్‌పేటలోని అనుసముద్రం గ్రామంలో మండల మహాసభ రైతుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల పక్షాన లక్ష్మీపతి ఆత్మకూరు నియోజకవర్గం ప్రతి సమస్య పైన ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేస్తూ ఉంటారని కావున ఆయనకు ఇక్కడ విచ్చేసిన రైతులందరూ వెన్నుదండగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని రైతులు, పేట సిపిఎం మండల కార్యదర్శి నిస్సార్ అహ్మద్, మాజీ కార్యదర్శి అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య

ఉదయగిరి జిల్లాను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రకాశకుల సిద్ధం చేస్తున్న తరుణంలో ఉదయగిరిని జిల్లాగా ప్రకటించాలంటూ మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సోమవారం తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లాగా గుర్తిస్తే అభివృద్ధి ప్రాంతంగా ఉంటుందన్నారు. దాంతోపాటు నిరుద్యోగులు సైతం ఉద్యోగస్తులుగా మారి ఎన్నో పేద కుటుంబాలు ఉపాధి పొందుతాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక వెనుకబడిన ప్రాంతంగా దర్శనమిస్తున్న తరుణంలో జిల్లాగా ప్రకటిస్తే మెట్టప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. ఎటువంటి జల వనరులు లేని ప్రాంతంగా ఉన్న నేపథ్యంలో వ్యవసాయానికి దూరమై వలసలు వెళ్లి కుటుంబాలను పోషించాల్సి వస్తుందన్నారు. ఇటువంటి తరుణంలో ఉదయగిరిని జిల్లాగా ప్రకటిస్తే అటు వలసలు ఇటు నిరుద్యోగం అరికట్టవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరారు. అందుకు జిల్లా మంత్రులైన పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కొక్కంటి పోలయ్య, మండల అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కుంభగిరి వేణుగోపాల్, కమిటీ సభ్యులు బొర్రా వెంకటసుబ్బారెడ్డి, ప్రభాకర్, కత్తి పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జెవివి నాయకులు

శ్మశానానికి బాట కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్, కలిగిరి మండలం, జిర్రావారిపాలెం గ్రామ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన శ్మశాన భూమికి వెళ్లే బాటను కల్పించాలని కోరుతూ ఆ గ్రామ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గ్రామస్థులు కావలి ఆర్.డి.ఒ. ఎం.సన్నీవంశీకృష్ణకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలం నుండి తమకు గల శ్మశాన బాటను సంగన మాల్యాద్రి, మాధవ, బత్తల వెంకటేశ్వర్లు, రవిబాబు, బొర్రా కొండారెడ్డి, అనే వారు ఆక్రమించుకుని బాట లేకుండా చేస్తున్నారన్నారు. కనుక అధికారులు జోక్యం చేసుకుని తమ శ్మశానానికి బాట కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కే.శ్రీనివాసులు, ఇ. సాయికుమార్, ఇర్ల అంకయ్య, సాయికృష్ణ, ఉమా, బుజ్జమ్మ, రమణమ్మ, ప్రశాంతి, లక్ష్మీబాయి, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికైన తాను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సోమవరపు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యవర్గసభ్యులుకు, జిల్లాలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మెరుగైన పని తీరుతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధి అవకాశాలపై శిక్షణ

ప్రజాశక్తి-కావలి : జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ నెల్లూరు సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇండోసోల్ సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రుద్రకోట, కావలిలో ప్రారంభమైంది. ఆగష్టు 20వ తేదీన చేవూరు వేదికగా జరిగిన కార్యక్రమంలో నెల్లూరుజిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 70మందికి ఉద్యోగ పత్రాలను అదించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ తరపున జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి అబ్దుల్ ఖయుమ్,కావలి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. సుశీల్ కుమార్ ప్రియ, గవర్నమెంట్ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ సుబ్బన్న, ఇండోసోల్ ప్రతినిధులైన హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ పి. రాజశేఖర్, జి.ఎం.ఎం. ఆర్. సుబ్బారావు, ఏ జీమ్ హరీష్, ఏ జి ఎం యస్ డి సి భారతీ, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ లావణ్య, సునీల్ కుమార్, అలాగే డిప్యూటీ డియస్‌డిసి సునీల్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా స్థానిక యువతకు నైపుణ్యాలను పెంపొందించడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రధాన ఉద్దేశమని పత్రికముఖంగా తెలియజేశారు.

రఘురామయ్యకు రెండో బహుమతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఆల్ ఇండియా యోగా కల్చర్ ఫెడరేషన్ రన్నింగ్ అండర్ గైడెన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 65 సంవత్సరాల విభాగంలో నాగపూర్‌లో ఆగస్టు 31వ తేదీన నిర్వహించిన యోగాసనా ఛాంపియన్షిప్ పోటీలలో బుచ్చిరెడ్డిపాళెం మండలం కాగులపాడు గ్రామానికి చెందిన బిళ్లా రఘురామయ్యకు రెండవ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన రఘురామయ్యను గ్రామ మండల జిల్లా నాయకులు అభినందించారు.

సిమెంట్ బెంచీలు ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా అమెరికా జనసేన ఎన్నారై అనిశెట్టి స్వామి సౌజన్యంతో సోమవారం బెడుసుపల్లి గ్రామంలో బాణసంచా కాల్చి, సిమెంట్ బెంచ్‌లను మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నారైల సహకారంతో బెంచ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంచాల వసంతరాయుడు, తిరిపాలు, కన్నెమరకల వెంకటేష్, శ్యామ్, చిన్నా జనసేన పాల్గొన్నారు.

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం ఎంఎల్ఎదగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలతో 37వ వార్డులోని గుండు బావివీధిలో మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయం సిబ్బంది, శానిటైజేషన్ సంబంధించి అపర్ణ వార్డులోని ఇన్‌ఛార్జులలో ఒకరైన ఒంటేరు రమణయ్య కో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, 39వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్తూరి శ్రీనివాసులు, వార్డులో సీనియర్ నాయకులైన కాలేషా పార్టీలోని కనియం పాటి చెన్నమ్మ, షేక్ ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని కొండాయపాలెం ఎస్‌సి కాలనీలో కొనిగిపోగు చార్లెస్ నేల క్రితం అనారోగ్యంతో బాగాలేక మరణించారు. ఏ ఆధారం లేని ఆ కుటుంబానికి ఆయన భార్య అయినా కొనిగిపోగు ఎస్తేరమ్మకు ప్రభుత్వం నెల రోజుకే పెన్షన్ మంజూరు చేసిన ఆ ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మండల ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి కొనిగిపోగు వెంగయ్య అన్నారు. సోమవారం కొనిగిపోగు ఎస్తేరమ్మకు పెన్షన్ ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ఇంత పెద్దఎత్తున పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమేనని గర్వంగా చెబుతున్నామన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చెత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ జలీల్, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తుందని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని 20వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కల్చరల్ కమిటీ అధ్యక్షులు చిన్నబ్బాయి, జి.సీనయ్య, కన్వీనర్ యు.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎఫ్‌ఎసిగా బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కావలి: కావలి రూరల్ మండలం సర్వాయపాలెం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నూతన ప్రధానోపాధ్యాయులు (ఎఫ్‌ఎసి)గా తోట వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. కాగా వెంకటేశ్వర్లు జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులుగా సీనియర్ యుటిఎఫ్ నాయకులుగా, టి.వి.ఎస్. చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులుగా, మాజీ అడ్వకేట్‌గా ఉన్నారు. ఆయన ఉద్యోగోన్నతి సందర్భంగా పలువురు స్నేహితులు, అభిమానులు తోట వెంకటేశ్వర్లుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కోనసముద్రం గ్రామంలో దళిత యువకుడిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల దాడికి గురైన నాగిపోగు నాగార్జునను ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ సోమవారం వారి ఇంటి వద్ద పరామర్శించి దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రవర్ణాల వారు మాదిగ యువకుడిపై విచక్షణా రహితంగా దాడి చేసి చేయి విరగొట్టడం వారికి అడ్డు వచ్చిన వారి కుటుంబ సభ్యులను తోసి వేశారన్నారు. జరిగి వారం రోజులు అవుతున్న ఇప్పటి వరకు వారిని అరెస్ట్ చేయకపోవడం చూస్తుంటే చట్టం ఎవరికీ పని చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. మాదిగ యువకుడిపై దాడి చేసిన వారిని 24గంటల్లో అరెస్ట్ చేయాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ, నల్లిపోగు అంకయ్య మాదిగ, నల్లిపోగు అడివయ్య మాదిగ, కె.తిరుపతి మాదిగ, కె.వెంకటయ్య మాదిగ, పి.రాజశేఖర్, కె.అనీల్, ఎన్.విల్సన్, జి.నాగరాజు, జి.వెంగళరావు, ఎన్.నాగేశ్వరావు,కె అజీర్, ఎన్.శేషాద్రి మాదిగ పోల్గొన్నారు.

ఇమామ్, మౌజన్‌లకు వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మసీదుల్లో ఆదాయం తక్కువకు పనిచేస్తున్న ఇమామ్, మౌజనులకు ప్రతినెలా గౌరవ వేతనాలు ఇవ్వాలని డిప్యూటీ తహశీల్దార్ సాజియాకు ఆవాజ్ మండల కమిటీ సభ్యులతో నాయబ్ రసూల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అని చెప్పుకునే టిడిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు గౌరవేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. త్వరగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మైనార్టీలను బీసీలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో అవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, సాహెబ్ నాయక్, నజీర్ భాషా, మహబూబ్ బాషా, ఫరీద్ సహేబ్ పాల్గొన్నారు.

టీచర్‌ల సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మండల యుటిఎఫ్ నాయకులు మండల విద్యాశాఖ అధికారి - 1 గుత్తి కొండయ్యను కోరారు. ఆయనను సోమవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. అలాగే సెప్టెంబర్ 5వ తేదీన జరిగే ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం గురించి చర్చించారు. మండల అధ్యక్షులు ఎల్వి నారాయణ, ప్రధాన కార్యదర్శి వి.వి సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున, కరీముల్లా మండల కమిటీ సభ్యులు దామోదర్, కాంతారావు, హజరత్, చంద్రమౌళి, సత్యనారాయణ, మనోహర్, మాల్యాద్రి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో మహిళలు గర్భిణులు మంచి పౌష్టిక ఆహారం భుజించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని కావలి పట్టణం లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణం పంచాంగం వారి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల సముదాయంలో పౌష్టికాహార మాసోత్సవాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఏ.రమణమ్మ, ఎస్ కే సత్తార్, కే.జ్యోతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

టిజిటిని వదులుకున్న హెచ్‌ఎం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల ప్రాథమికోన్నత పాఠశాల పుల్లాయపల్లి ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి విద్యార్థులకు గ్రామస్తులకు ఇచ్చిన మాట కోసం డిఎస్‌సిలో వచ్చిన టిజిటి పోస్ట్‌ను వదులుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను ప్రస్తుతం పని చేస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పుల్లాయపల్లి విద్యార్థులు వారితల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువతకు హామీనిచ్చి ప్రయివేటు పాఠశాలకు వెళ్లే పలుగురు విద్యార్థులను బడిలో చేర్చుకొని వారికి మంచి భవిష్యత్తు అందిస్తానని హామీ ఇచ్చామన్నారు. దాతలు గ్రామస్థుల సహకారంతో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అంతలో ఇటీవలన డిఎస్‌సి టిజిటి పోస్ట్ రావడం దానిలో భవిష్యత్తులో నేను ఉన్నత పోస్టుకు వెళ్ళే అవకాశం ఉన్న తాను టీజీటీ పోస్ట్‌కి వెళితే హామీ ఇచ్చిన విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని భావించి తన వెనుక మెరిట్స్‌లో ఉన్న నిరుద్యోగ అభ్యర్థికి కేటాయించాలని ఆర్‌జెడి గుంటూరుకు రాతపూర్వకంగా తెలిపామన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బోగోలు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్ ప్యాట్రిక్ పేర్కొన్నారు. రైతుల సమస్యలపై సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మండల తహశీల్దార్ నాసా శ్రీనివాసులు రెడ్డికి ప్యాట్రిక్, సీనియర్ నాయకులు దేవరాల తిరుపతి, కొల్లా రవీంద్రనాయుడు, మెతుకు వెంకటశేషయ్య (అబ్బులు) వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇజ్రాయిల్, బుర్రి వెంకట్రావు, తాళ్లూరు సీనయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రంరెడ్డిపల్లిలో ఎంఎల్‌ఎ పర్యటన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని ఎర్రంరెడ్డిపల్లి గ్రామంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సోమవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎర్రంరెడ్డిపల్లి గ్రామ నాయకులు సహకారంతో విజయోత్సవ వేడుకలకు ఆయన పాల్గొన్నారు. పూలమాలలతో బాణాసంచాలు పేల్చుకుంటూ కూటమి నాయకులు స్వాగతం పలికారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిమెంటు రోడ్డుకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గుర్రం గోపి, డైరెక్టర్లు కొండలరావు యాదవ్, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు సంధిరెడ్డి మాలకొండయ్య, నాదెల రాజా, గుంటూరు నరసయ్య, పేరం సుధాకర్ రెడ్డి, నారాయణరాజు, పందిటి శ్రీనివాసులు, లాబాను, వెంగయ్య, నరేంద్ర, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని విఆర్‌ఎలు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. అందుకు ఆయన స్పందించి తప్పకుండా మీ సమస్యల్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి వై.బాలు, మండల గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి తిరుపతయ్య, భక్కా నాగభూషణం, బ్రహ్మయ్య, పిడుగు చెన్నకేశవులు, బక్క శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గత ఆరు నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్ని సచివాలయాల్లో అర్జీలు అందజేశామన్నారు. అందులో భాగంగా ఆత్మకూరు పట్టణ పరిధిలోని సచివాలయాల్లో అర్జీలు ఇచ్చామన్నారు. అర్హులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, హాజరత్తయ్య చెంచయ్య, నాగేంద్ర, ఎన్.కొండయ్య, మాల కొండయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలంలోని కరటంపాడు హైవే వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని ఆత్మకూరు ఎస్సై షేక్ జిలాని తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఉదయగిరి నుండి ఆత్మకూరు వైపు వస్తున్న ఉదయగిరి మండలంలోని వెలుతూరు గ్రామానికి చెందిన షేక్ ఖాసిం (35) తన భార్య హజరత్‌బీతో కలిసి మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా, ఆత్మకూరు మండలం కట్టంపాడు గ్రామ పరిధి లోని నేషనల్ హైవేపై స్కూల్ వాన్ కరటంపాడు గ్రామంలోకి మలుపు తిరిగే క్రమంలో మోటార్ సైకిల్ ఢీకొనడం వలన రోడ్డు ప్రమాదం జరిగింది. సంఘటనపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈతల పోటీల్లో కోవూరు వాసి ఘనత

ప్రజాశక్తి-కోవూరు

బెంగళూరులో ఆగస్టు 31న నిర్వహించిన జాతీయస్థాయి ఈతల పోటీల్లో 61యేళ్ల పైబడిన విభాగంలో కోవూరుకు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని, జాతీయ స్థాయిలో నాల్గవ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ విభాగంలో నెల్లూరు జిల్లా నుంచి 7 మంది పాల్గొనగా కూట్ల శ్రీనివాసులు జిల్లాస్థాయిలో రెండవ స్థానాన్ని, జాతీయ స్థాయిలో నాల్గవ స్థానం కైవసం చేసుకోవడంపై సహచర మిత్రులు, బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో నెల్లూరు
E.P.No. 142 / 2023
O.S.No. 194 / 2015

వేమిరెడ్డి మృత్యుంజయ రెడ్డి – పిటిషనర్/ వాది
వర్సెస్
1. వేమిరెడ్డి సనత్ రెడ్డి
మరియు ఇతరులు – జె.డిఆర్స్/ప్రతివాదులు

ఇ.పి. నోటీసు

టు,
వేమిరెడ్డి సనత్ రెడ్డి,
తండ్రి లేట్ వెంకట రంగారెడ్డి,
డోర్ నెం.16-7-187, ఫ్లాట్ నెం.503,
మహేశ్వరి క్లాసిక్ అపార్టుమెంటు,
రామమూర్తి నగర్, నెల్లూరు సిటీ,

ఇందుమూలముగా 1వ ప్రతివాది, పై అడ్రసు దారు వేమిరెడ్డి సనత్ రెడ్డి గారికి తెలియజేయునది ఏమనగా పై తెలిపిన వాది ఓ.ఎస్.నెం.194/2015 దావా డిక్రీని అమలు జరుపుటకు మీపైన ఇతరుల పైన పై తెలియజేసిన ఇ.పి. నెం.142/2023 వేసి ఉన్నందున మీకు సదరు ఇ.పి. నోటీసు ఇందు మూలముగా ఇవ్వడమైనది. ఇ.పి.నెం. 142/2023 తే25-09-2025 దిన ఉన్నందున మీరు ఆదినము ఉదయము 10.30 గంటలకు పై చెప్పిన కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకొనని యెడల మీ పరోక్షములో కేసు తీర్మానించబడును.

ఆర్.సత్యనారాయణ
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది.

నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 625 / 2022
O.S.No. 909 / 2019

పోలుపాటి వేమమ్మ – పిటిషనర్/ వాది
వర్సెస్
1. కోలగాని జయప్రకాష్
మరియు యితరులు – రెస్పాండెంట్లు/ప్రతివాదులు

నోటీసు

టు,
6. చిల్లకూరు విజయ, భర్త శీనయ్య,
మధురానగర్, కిసాన్ నగర్,
నెల్లూరు సిటీ, ఎ.పి.

పై నంబరున పిటిషనరు మీకు నోటీసు జారీ చేయు నిమిత్తము తే12-09-2025ది నాడు వాయిదా వేసియున్నారు. కావున తమరు పై తేదినాడు పై కోర్టు వారి యెదుట ఉదయం 10.30 గంటలకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో సదరు పిటిషనును మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 12-09-2025

ఇట్లు
కె.రఘునాథరెడ్డి
పిటిషనరు తరపు లాయరు,
4వ మెయిన్, రామమూర్తి నగర్, నెల్లూరు.
సెల్: 99636 52426

నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 624 / 2022
O.S.No. 909 / 2019

పోలుపాటి వేమమ్మ – పిటిషనర్/ వాది
వర్సెస్
1. కోలగాని జయప్రకాష్
మరియు యితరులు – రెస్పాండెంట్లు/ప్రతివాదులు

నోటీసు

టు,
6. చిల్లకూరు విజయ, భర్త శీనయ్య,
మధురానగర్, కిసాన్ నగర్,
నెల్లూరు సిటీ, ఎ.పి.

పై నంబరున పిటిషనరు మీకు నోటీసు జారీ చేయు నిమిత్తము తే12-09-2025ది నాడు వాయిదా వేసియున్నారు. కావున తమరు పై తేదినాడు పై కోర్టు వారి యెదుట ఉదయం 10.30 గంటలకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో సదరు పిటిషనును మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 12-09-2025

ఇట్లు
కె.రఘునాథరెడ్డి
పిటిషనరు తరపు లాయరు,
4వ మెయిన్, రామమూర్తి నగర్, నెల్లూరు.
సెల్: 99636 52426

DOCUMENT LOST

I,SHAIK KHADAR BHASHA S/O SHAIK HIMAM SAHEB,Age about 50 Years Residing atNarayanareddypeta, Gudapallipadu,Nellore, Andhra Pradesh do hereby solemnly affirm and state as.
I Submit that I am the absolutely owner of the property situated at Narayanareddypeta, Gudapallipadu Village vide document no **665/2014** registered at Indukurpet Subregister Office, has been lost by me While I was going for Xerox At Balaji Nagar Main Road, Nellore on 25-08-2025 at 10.45 AM on The way And Inspect Best of Effect.
I am unable to Trace Those Document.If anybody found the document inform the above address.

CHANGE OF NAMES

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, డోర్ నెం. 20-7-86, మెక్లెన్స్‌రోడ్, కోటమిట్ట, నివశిస్తున్న Mohammad Sandani భార్య Mohammad parveen కుమారుడు Mohammad Mohiddin విన్నపం మేరకు అందరికీ తెలియజేయడం ఏమనగా సదరు Mohammed Samdhani Basha మరియు నా భార్య పేరు Mohammed Parveen నా కుమారుడు పేరు Mohammed Mohiddin సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విజయవాడ వారి కమ్ మార్క్స్ స్టేట్‌మెంట్‌లో మా పేర్లు తప్పుగా నమోదు కాబడనవి. సదరు తప్పును Mohammad Sandani, Mohammad parveen, Mohammad Mohiddin గా సవరించమని కోరుతూ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విజయవాడ వారిని కోరుచున్నాము. పై విషయములలో ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల వారు సరైన రుజువులతో ఈ ప్రకటన వెలువబడిన తేదీ నుండి 7 రోజులలో తెలుపుకొనవలెను.

Mohammad Sandani
Mohammad Parveen
Mohammad Mohiddin
డోర్ నెం.20-7-86, కోటమిట్ట, మెక్లెన్స్‌రోడ్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: 96032 73306

CHANGE OF NAME

I, BABU PRASAD DUTTA (OLD NAME), Resident of D.No.2-62, Nallavari Thota, Alluru Mandal, Pin-524315, SPSR Nellore District. A.P., hereby declare that I have changed my name as
DUTTA VENKATESWARA PRASAD
(New Name)
S/o DUTTA NARAYANA
Henceforth,I will be known as
DUTTA VENKATESWARA PRASAD

కావలి సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.169/2012

ఏదిరీలు:
కుంచాల మధుసూదనరావు – పిటిషనర్/ వాది
వర్సెస్
1)పొంగులూరు నాగేశ్వరమ్మ
2) దొడ్ల సుమిత్రమ్మ మరియు
3)దొడ్ల నకుల్ రెడ్డి – రెస్పాండెంట్లు/ప్రతివాదులు

యిందుమూలంగా పిటిషనర్/ వాది తరపున తెలియజేయునది ఏమనగా పై తెలుపబడిన దావా నెం. 169/2012లో ప్రతివాదులైన 1) పొంగులూరు నాగేశ్వరమ్మ, 2) దొడ్ల సుమిత్రమ్మ, 3) దొడ్ల నకుల్ రెడ్డి అనువారిపై పై కోర్టులో దిగువ షెడ్యూలు ఆలాకు ఆస్తి పై దావా వేసి ఉన్నారు. సదరు దావాలో 2 మరియు 3 ప్రతివాదులైన 1) దొడ్ల సుమిత్రమ్మ, 2) దొడ్ల నకుల్ రెడ్డి అనువారికిశ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **వాయిదా తేది: 08-09-2025** కి వేసి యున్నారు. కావున మీరు **ఆ రోజు ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో మీరు గాని, మీ వకీలు ద్వారా గాని, హాజరై, ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల పై తెలిపిన కేసు మీపైన పరోక్షముగ తీర్మానము కోర్టు వారు చేయుదురు.

వాయిదా తేది :08-09-2025

షెడ్యూలు ఆస్తి

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, బోగోలు మండలం, విశ్వనాధరావు పేట గ్రామం & పంచాయతీ, సర్వే నెం. 306, డోరు నె.27-10-197, విస్తీర్ణము 30 అంకణముల స్థలములో నిర్మించియున్న 10 అంకణముల ఇంటికి **హద్దులు: తూర్పు:** వీధి, **దక్షిణం:** దొడ్ల విజయకుమార్ గారి స్థలము, **పడమర:** దొడ్ల విజయకుమార్ గారి ఖాళీ స్థలము: **ఉత్తరం:** నాయుడుగారి ఖాళీ స్థలము.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఇట్లు,
పి.వి.శివప్రసాద్ రెడ్డి,
పి.వి.గౌతమ్ రెడ్డి,
పి.భువనేశ్వరరావు,
పి.భార్గవ్ రెడ్డి,
వాదితరుపు న్యాయవాదులు, కావలి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

PUBLIC NOTICE

The General Public is here by informing that Smt. Kareti Varalakshmi W/o Ramu, residing at Padamati Harijanawada, Duvvuru Village, Sangam Mandal, S.P.S.R. Nellore District, approached by Client's Bank, i.e., Indusind Bank Ltd., Nellore Branch with a request to advance of Housing Loan by mortgaging his property described below.

Property covered under Document No. 3424/2024
SCHEDULE

S.P.S.R. Nellore Registration District, Buchireddypalem, Sub-Registrar Office, Sangam Revenue Mandal, Duvvuru Gram Panchayat Area, Duvvuru Village, Sy. No. 333-2 of site, Harijanawada Area, Assessment No. 102 of house, site **bounded by:-** (as per Property Tax Receipt Door No. 102) **East :** Vacant site of Parvathala Siva, **South :** House of Nakka Ramaiah, **West :** Vacant site of Nakka Subbaramaiah, **North :** Street Within these boundaries an extent of 36 ankanams or 288 sq. yards of site, in it 900 sq. ft of R.C.C. house therein, for this house fixed doors, door frames, windows, ceiling materials, one feet site, current service etc., and including all easement rights. That on behalf of my client, I caution the General Public, If any person/Institution is having any objections, Interest for the above property , intended person may contact the undersigned with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes, etc., within five (5) days from the date of this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of the above the said property and thereafter no claims or objections will be entertained.

S.V. Vijaya Lakshmi, M. Com, B.L
Advocate, D.No.20-1-189, 1 st Floor,
Potti Sriramulu Statue Centre, Mulapet,
Nellore – 524003. Ph: 9866022728, 2306263

PUBLIC NOTICE

The General Public is here by informing that Sri. Onteru Naresh S/o Late Pedda Puttaiah, residing at Yadava Street, Pothireddypalem Village, Kovur Mandal, S.P.S.R. Nellore District, approached by Client's Bank, i.e., Indusind Bank Ltd., Nellore Branch with a request to advance of Housing Loan by mortgaging his property described below.

Property covered under Document No. 2689/2021
C - SCHEDULE

S.P.S.R. Nellore Registration District, Kovur Sub-Registrar Office, Kovur Mandal, Pothireddypalem Gram Panchayat, Pothireddypalem Village, Sy. No. 259-6 of site, Yadava Street (Eastern Street), admeasuring an extent of 52 ankanams or 416 sq.yards of site , in it Ward No.1, Near Door No.105, Assessment No.204, H.S.C.No.3221305000356 of A.C.C. Sheets Construction, Site, etc., **bounded by:- East :** House of Onteru Srinivasulu, **South :** House of Addanki Mallikharjuna, **West :** Cement Road (Raja Street), **North :** House of Chukka Venkateswarlu, Within these boundaries an extent of 52 ankanams or 416 sq. yards of site, in it 08 ankanams or 576 sq.ft., of A.C.C. Sheets Construction, therein, for this house fixed doors, door frames, windows, ceiling materials, one feet site, current service, meter, wiring, latrine, bathroom, etc., and including all easement rights. That on behalf of my client, I caution the General Public, If any person/Institution is having any objections, Interest for the above property , intended person may contact the undersigned with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes, etc., within five (5) days from the date of this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of the above the said property and thereafter no claims or objections will be entertained.

S.V. Vijaya Lakshmi, M. Com, B.L
Advocate, D.No.20-1-189, 1 st Floor,
Potti Sriramulu Statue Centre, Mulapet,
Nellore – 524003. Ph: 9866022728, 2306263

విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని పెద్ద మసీదు ఎదురుగా ఉండే బ్రాహ్మణ వీధిలో గత కొన్నేళ్లుగా అక్కడ ఉండే ఓ ఇనుప స్తంభం రంధ్రాలు పడి ప్రమాద భరితంగా మారి కూలిపోయే పరిస్థితిలో ఉందని ఆ వీధిలో ఉండే స్థానికులు ఆత్మకూరు పట్టణ ఏఈ జమీల బేగం దృష్టికి తీసుకురాగా ఆమె వెంటనే స్పందించి ఆ స్తంభాన్ని సోమవారం మార్పిడి చేసి కొత్త ఎత్తైన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు కోరిన వెంటనే ప్రమాదకరంగా ఉన్నా స్తంభాన్ని మార్చి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టినందుకు స్థానిక ప్రజలు ఏఈకి ధన్యవాదాలు తెలిపారు.

సేంద్రియ పంటలతో ఆరోగ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు:ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, తోటకూరలను యూనిట్ ఇన్‌ఛార్జ్ బాలకిశోర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మారు. వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు తినడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రతిఒక్కరూ ఇంటి ఆవరణంలోని ఖాళీ ప్రదేశంలో కూరగాయలు, ఆకు కూర పెంచుకుంటే మంచి ఆహారాన్ని పొందవచ్చన్నారు. రసాయన ఎరువుల ద్వారా పండించి మార్కెట్‌లో కొనుగోలు చేసిన సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు రుచికరంగా ఉంటాయన్నారు. వైద్య సిబ్బంది ఆకుకూరలను కొనుగోలు చేశారు.

పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-అల్లూరు:మండల పరిధిలోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి మాట్లా డుతూ చిన్నారి తల్లిదండ్రులకు పౌష్టికాహార లోపం వల్ల వచ్చే వ్యాధులు రక్తహీ నత గురించి తల్లిదండ్రులకు వివరించారు చిరుధాన్యాలను, ఆకుకూరలు ప్రదర్శించారు. ఇసుకపల్లి సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య పౌష్టికాహారలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యం వంతగా ఉంటారని తెలిపారు అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటరమణమ్మ రాణి త్రివేణి సంపూర్ణమ్మ మానస కిషోర్ బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: అనుముసముద్రంపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన తాటిపర్తి రాజేశ్వరిని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.జ్యోతి, డి.సాయిప్రసాద్, మండలిలో పాఠశాలల ఉపాధ్యాయ బృందం తాటిపర్తి రాజేశ్వరికి శాలువా, పూలమాలతో సన్మానం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ బృందం రాజేశ్వరి ఉద్యోగ సేవలను గురించి కొనియాడారు.

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ, ఉమామహేశ్వరపురం గ్రామాలలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, కావలి ఎఎంసి డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ బాబు, 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జి, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి, బూత్ ఇంచార్జి, టిడిపి సీనియర్ నాయకులు చిలక జానకి రాములు, బూత్ ఇన్‌ఛార్జ్ గట్టాల సుబ్బయ్య, ఇఒపిఆర్‌డి నయీమ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గ్రామ సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఉదయం 7గంటల నుండి సిబ్బంది అందరూ పెన్షన్ పంపిణీ ప్రారంభించారు. మండలంలో మొత్తము 6075 పెన్షన్లకు గాను సోమవారం 5782 పెన్షన్లు పంపిణీ 95శాతం పంపిణీ చేశారు. రూ.2 కోట్ల 65 లక్షల మండలంలో మొత్తం పెన్షనర్లకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామపంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తపల్లి, లింగంగుంట గ్రామపంచాయతీలలో పెన్షన్ పంపిణీని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు.

ప్రజాశక్తి-జలదంకి : ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల నాయకుల సందడి కనిపించింది. సోమవారం మండలంలో అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమం తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో జరిగింది. జలదంకి పంచాయతీలో ఈ గ్రామానికి చెందిన జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, అన్నవరంలో జలదంకి మండలం క్లస్టర్ ఇంచార్జ్, చిన్న క్రాక బ్యాలెన్స్ రిజర్వాయర్ చైర్మన్, ఆ గ్రామానికి చెందిన పునూరు భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు. అన్నవరం ఎస్‌సి కాలనీలో జరిగిన కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి వెంట భూత్ ఇన్‌ఛార్జ్ శివకోటయ్య, గోచిపాతల వెంకట కృష్ణయ్య, మందా రమణయ్య, కాకాని శ్రీనివాసులు, దువ్వూరు చిన్నమాల్యాద్రి, పాజర్ల చిన్నయ్య, పింఛన్ లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉదయం 6గంటలు నుండి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాదర్పూర్‌లో టిడిపి నాయకులు హరి, ప్రసాద్, జనసేన నాయకుడు హరికృష్ణ, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్ పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా క్రింద ప్రతినెలా రూ.4వేలు పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని, ఎన్‌టిఆర్ భరోసా పథకం వృద్ధుల పాలిటవరం అన్నారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ దారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణ రెడ్డిలకు కొత్త అల్లంపాడు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతిభావంతులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-జలదంకి

రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ప్రసాదరావు తన సతీమణి దివంగత విశ్రాంత ప్రధానోపాధ్యాయని రత్నమ్మ పేరు మీద ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమని స్వచ్ఛంద సేవా సంస్థలు గౌరవ అధ్యక్షులు ఎస్.కె.భాషా కొనియాడారు. సోమవారం జలదంకి జిల్లా పరిషత్ పైస్కూల్లో విజేత లేని విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాల ప్రధానోత్సవం జరిగింది. ఇటీవల జరిగిన తెలుగు మాతృభాష దినోత్సవం సందర్భంగా ఈ పాఠశాలలోని విద్యార్థులకు మేధాశక్తి, జిజ్ఞాసను పెంపొందించే ప్రతిభ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌కె భాషాతో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే.వింధ్యావళి ఎం.వి. ప్రసాద్ తన సతీమణి రత్నమ్మ పేరుతో విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను సృజనాత్మక శక్తిని వెలికి తీయడం అభినందనీయమన్నారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న దృశ్యం

వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి పదవ తరగతి మేఘ వర్షితకు, రెండవ బహుమతి యు శ్రీజకు, వక్తృత్వంలో మొదటి బహుమతి 9వ తరగతి బి భావ్య, రెండవ బహుమతి ఎం కుసుమాంజలి, క్విజ్ పోటీల్లో నన్నయ గ్రూప్‌నకు చెందిన టీవీజీ. వర్షిత్, ఎంవి సాయి, మొదటి బహుమతి కాగా, రెండవ బహుమతి తిక్కన గ్రూప్‌లో జాహ్నవి, టి కైలాసనాద్, మూడో బహుమతి ఎర్రన్న గ్రూపుకు చెందిన మేఘ వర్షిష్, పి లక్ష్మి, పద్యాల విభాగంలో సీనియర్స్ చెందిన ఎన్ మధులత, డి గణేష్ రెడ్డి, జూనియర్స్‌లో కె నాగ విహారిక, ఆర్ మాలతీ,లకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దేశ, రాష్ట్ర రాజకీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగు తున్నారని దేశం గర్వించదగ్గ వ్యక్తి ఆయన అని పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం టిఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొట్టమొదటి ప్రమాణ స్వీకారం జరిగి 30 సంవత్సరాలైన సందర్భంగా సోమవారం పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెదేపా నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారన్నారు. సెప్టెంబర్ 1వ తేదీని తెదేపా నాయకులు అందరూ పర్వదినంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన సుదీర్ఘ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను, ఆరోపణలను చూశారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వారికి ఉద్యోగాలను ఇవ్వడమే కాకుండా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టిన ఆయన అంచలం చలుగా ఎదిగి రాష్ట్ర ప్రజల మన్ననలు పొంది ఏకధాటిగా తొమ్మిది సంవత్సరాలు ముఖ్య మంత్రిగా విధులు నిర్వహించి అనంతరం మరో 5 సంవత్సరాలు అదే స్థానంలో కొనసాగుతూ ప్రస్తుత ముఖ్య మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్నారని దేశంలోనే సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారన్నారు. ఆయన అనుభవాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని మరి కొంతకాలం ఆయన మేధస్సు రాష్ట్రానికి

అవసరమని తెలిపారు. అనంతరం తెదేపా నాయకులు అందరూ కలిసి భారీ కేకును కట్ చేసుకుని ఎంతో ఉత్సాహంగా ఒకరికొకరు కేక్ ను తినిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ఎంవి శేషయ్య , పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, బత్తల హరికష్ణ, దొడ్ల కోదండరామిరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వడ్డీలను మాఫీ చేయాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పేద, మధ్య తరగతి ప్రజలు కడుతున్న ఇంటి పన్నుల వడ్డీలను మాఫీ చేయాలని, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జనార్దన్ రెడ్డి కాలనీ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.మున్నా మాట్లా డారు. అత్యధిక శాతం పేద, మధ్య తరగతి ప్రజలు ఇల్లు, కుళాయిల పన్నులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆ పన్నులకు కట్టలేని పక్షంలో, మరలా పన్నులకు వడ్డీల రూపంలో అధికారులు వసూలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మూలిగేనక్కపై తాటి పండు పడినట్లు, అసలు కట్టుకోలేని పక్షంలో వడ్డీల భారమేమిటని ఎద్దేవా చేశారు. పన్నులకు తక్షణమే అధికారులు వడ్డీ మాఫీ చేసి, పన్నులు మాత్రమే కట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ పన్నులను 2,3 విడతలుగా కట్టించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు షాన్ వాజ్, లీలామోహన్, బాదుల్లా, షబ్బీర్ గౌస్, బాషా, మీరా, వాసుదేవ రెడ్డి, మనోహర్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :గత వైసీపీ ప్రభుత్వ దోపిడీ నేపథ్యంలో సవాళ్లతో కూ డిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాల సంక్షే మం, అభివృద్ధికి కట్టు బడి ఉందని సర్వేపల్లి నియోజకవర్గం టీడీపీ పరిశీ లకు లు దావా పెంచలరావు పేరొ క్న్నారు. సోమవారం తోట పల్లిగూడూరు మండలంలో ఎన్.టీ.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంచ లరావు మాట్లాడుతూ పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు, బలహీనులు, వితం తు వులు, వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సం క్షేమ చర్య అని తెలిపారు.కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు కొణతం. రఘు బాబు, ప్రధాన కార్యదర్శి మన్నెం. జితేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు శ్రీనివాసులు రెడ్డి టీపీ గూడూరుసొసైటీ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు అందజేయాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ ను, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడారు. బ్యాంకర్లు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను, లబ్ధిదారులకు సకాలంలో అందించడం లేదని ఆరోపించారు. న్యాయవాది గుంజి నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కావలి: పట్టణం మానస సెంటర్‌లోని కలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహాగణపతిని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్ బాబు, మలిశెట్టి విజయలక్ష్మి, పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, అమ్మాజాన్ (దొరసానమ్మ) 252వ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని, ఖాజా నాయబ్ రసూల్ ధర్మపత్ని దొరసానమ్మ గంధ మహోత్సవంలో భాగంగా చిరాగా కార్యక్ర మాన్ని అత్యంత వైభవంగా పాత సాంప్రదాయాలతో, దర్గా ఇఒ షేక్ మహమ్మద్ హుస్సేన్ కోనేరులోని మెట్లపై దీపాల అలంకరణ నిర్వహించారు. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.